జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శనివారం 2 మే 2026 | సంపుటి : 16 సంచిక : 89 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు మరో అవకాశం

## ఫీజు చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయితీ

రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. పెండింగ్‌లోని లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)ఫీజు చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఆర్ఎస్ - 2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం 2026 మే 1 నుంచి జూలై 31 వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. సాధారణ మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిస్తూనే ఏండ్ల తరబడి పెండింగ్‌లోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ అరుదైన అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకుని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన





ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. తమ వరి ధాన్యాన్ని కోసి దాదాపు 15 రోజులు గడిచినా ఇప్పటికీ తూకం వేయడానికి అధికారులు ముందుకు రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది సిగ్గుచేటు" అంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పంట కోసిన అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడే ప్రమాదం, ధాన్యం నాణ్యత తగ్గే పరిస్థితులు ఉండటంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో చివరకు రోడ్డుపైకి వచ్చామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా, అక్కడ ఉన్న పోలీసులు వెంటనే అడ్డుకుని ప్రమాదాన్ని తప్పించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ,సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సేంద్రియ విధానం ఎంతో మేలు..

## రుద్రూర్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు



**కోటగిరి**

రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయడంతో ఆరోగ్యకరమైన పంటల దిగుబడితోపాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, మంజు భార్గవి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 నుండి మే 23 వరకు నిర్వహించే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో రైతులతో సమావేశం నిర్వహించి పంటల సాగు సస్యరక్షణ పై అవగాహన కల్పించారు.తెలంగాణ వార్తలు శాస్త్రవేత్తలు కృష్ణ చైతన్య, మంజు భార్గవి మాట్లాడుతూ వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందడానికి రసాయనాలు అధికంగా లేదా తప్పుగా వాడితే నేల ఆరోగ్యం పర్యావరణం మరియు మన ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందన్నారు. పంట అవసరాలు, నేలలోని పోషకాల స్థాయి కీటకాల ప్రబలత వంటి అంశాలను పరిగణశీలోకి తీసుకొని సరైన మోతాదు సరైన సమయంలో సరైన విధానంలో ఎరువులు మరియు రసాయనాలు వాడాలని సూచించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. కీటకాలు తెగుళు ఉన్నప్పుడే మందులు వాడాలని సిఫారసు చేసిన మోతాదులోనే కీటక నాశకాలు వాడాలని సూచించారు. రసాయనాలు, ఎరువులను సమంజసంగా ఉపయోగించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందడమే కాకుండా భూమి ఆరోగ్యాన్ని మరియు ప్రకృతి వనరులను కూడా సంరక్షించుకోవచ్చని సూచించారు. రైతులు శాస్త్రీయ సూచనలు పాటించి సమతుల్య మరియు అవసరానికి అనుగుణంగా ఎరువులు రసాయనాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంధ్య హనుమండ్లు, ఉమ్మడి కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, డైరెక్టర్ సాయిలు, పోతంగల్ మండల వ్యవసాయ అధికారిణి నిషిత, రైతులు పాల్గొన్నారు

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 1 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. తమ వరి ధాన్యాన్ని కోసి దాదాపు 15 రోజులు గడిచినా ఇప్పటికీ తూకం వేయడానికి అధికారులు ముందుకు రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది సిగ్గుచేటు" అంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పంట కోసిన అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడే ప్రమాదం, ధాన్యం నాణ్యత తగ్గే పరిస్థితులు ఉండటంతో రైతుల ఆందోళన మరింత పెరిగింది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో చివరకు రోడ్డుపైకి వచ్చామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ డీజిల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా, అక్కడ ఉన్న పోలీసులు వెంటనే అడ్డుకుని ప్రమాదాన్ని తప్పించారు. ఈ ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం రైతులు "కలెక్టర్ డౌన్ డౌన్", "ఎమ్మార్వో డౌన్ డౌన్", "డీసీఓ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించిన అధికారులు, వరి ధాన్యాన్ని తక్షణమే తూకం వేయాలని ఐకేపీ సిబ్బంది సొసైటీ ప్రతినిధులను కోరినట్లు సమాచారం. "ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రైతు బతుకు మాత్రం మారడం లేదు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు ఎవరూ లేరని, రైతు జీవితం ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శేఖర్. ఉప సర్పంచ్ అశోక్ వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన

# రైతులు సుస్థిర ఆదాయం పొందాలి

సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలి.





**మెండోరా( ప్రజా జ్యోతి)**మే 1 రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మెండోరా మండల కేంద్రంలోని బుస్సాపూర్ రైతు వేదిక యందు శుక్రవారం న ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమం ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం. సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ పొలం లో ఎకరాకు 5-6 లింగాకర్షక బుట్టలను అమర్చడం, పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు ఎకరాకు 20 చొప్పున ఉంచుకొని పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని, పంటలలో అవసరం మేరకు మాత్రమే నత్రజని ఎరువులను వేసుకొని పంట సాగు ఖర్చులు తగ్గించాలని సూచించారు. రైతులు పంట ను చీడ పీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎస్. వైష్ణవ్, మండల వ్యవసాయ అధికారి రైతులు పంట పొలాల మొళ్ళు కాల్చకుండా పొలంలో కలియదున్నే విధానాలను సూచించారు, పంట పొలాల లో నీటి వినియోగాన్ని అవసరం మేరకు సమర్థవంతంగా చేయాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యాన అధికారి వినాయక్, ఆయిల్ పామ్ సాగు, శాఖ పరమైన సబ్సిడీ విధానాల గురించి రైతులకు సూచించారు. పంట మార్పిడి, గిరాకి ఉన్న పంటల సాగు వంటి వివిధ విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి- సాయి కృష్ణ , బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ - ఎన్. శ్రీనివాస్, ఉప సర్పంచ్ - ఎమ్. సంపత్, సోన్పూర్ సర్పంచ్ - మల్కయ్య, సొసైటీ సెక్రటరీ సాయరెడ్డి, ఎఫ్. పి. ఓ సభ్యులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా లో భాగముగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రారంభించారు.






**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 1** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా లో భాగముగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య శాఖా అధికారిణి రాజశ్రీ జిలా సంక్షేమాధికారిణి పద్మ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.అశోక్,సి డి పి వో లు,సూపర్ వైజర్ లు,మెడికల్ హెల్త్ టీం డాక్టర్ లు, ఆర్బీఎస్కే సిబ్బంధి , లబ్ధిదారులు పాల్గొన్నా రు. పిల్లలలో (0-5 సంవత్సరాలు) అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు మరియు శారీరక వైకల్యాలను ముందుగానే గుర్తించడానికి ఉద్దేశించిన బాల భరోసా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమశీ విజయవంతం కావడానికి మహిళా శిశు సంక్షేమ శాఖా ,ఆరోగ్య శాఖా సమన్వయము తో పనిచేయాలని జిల్లా వైద్య శాఖా అధికారిణి రాజశ్రీ ,జిలా సంక్షేమాధికారిణి పద్మ కోరినారు అభివృద్ధిలో జాప్యాలు, నాడీ సంబంధిత అభివృద్ధి సమస్యలు శారీరక వైకల్యాలను ఉన్న పిల్లలకు చికిత్స అందించడానికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగ మోహన్ రావు చెప్పారు. డిస్ట్రిక్ట్ ఇమ్యు నై జేషన్ ఆఫీసర్ డా అశోక్ మాట్లాడుతూ మే నెలలో సెలవులు ఉన్నాయి కావున ఆర్బీఎస్కే టీం లు స్క్రీనింగ్ చేయడానికి అంగన్వాడీ టీచర్ లు అందరూ సహకరించాలని కోరినారు. ఈ స్క్రీనింగ్ లో భాగంగా ఏదైనా సమస్య తో గుర్తించబడిన పిల్లలకు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని 4వ అంతస్తు లో ఉన్నటువంటి జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం లో స్పీచ్ మరియు పిజియో థెరపీలు మరియు చికిత్సలు ఉచితంగా అందించబడును. అలాగే నవజాత శిశువు నుండి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం లో భాగంగా మొబైల్ హెల్త్ టీమ్స్ ద్వారా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాటశాలలో ఉచితంగా హెల్త్ స్క్రీనింగ్ చేయించి ఏవైనా సమస్యలు ఉన్న విద్యార్థులకు ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రం లో పుట్టుకతో వచ్చే లోపలకు, దంత సమస్యలకు, అనీమియా, మరియు పోషకాహార లోపలకు, గుండె సంబంధిత వ్యాధులు, చిన్నారుల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలకు, దంత సమస్యలకు, కంటి సమస్యలకు, చర్మ వ్యాధులకు, తదితర వ్యాధులకు చికిత్సలు చేయించబడును అని జిల్లా వైద్య శాఖ అధికారిని డా. రాజశ్రీ తెలియజేశారు.

# ప్రజలలో వేసవి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని డాక్టర్ డి ఎం హెచ్ ఓ






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 1**
డిచ్పల్లి మండలంలోని నడిపెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య ఉపకేంద్రం నడిపెల్లి యందు జరుగుతున్న ఆరోగ్య సేవలపై స్థానిక ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ వినీత్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని రోగులకు అత్యంత సేవలు అందించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎండలు తీవ్రమవుతున్న వేళ ప్రజలలో వేసవి పట్ల తీసుకోవలసిన జాగ్రత్త పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలను 12 వారాలు లోపు నమోదు చేయాలని, చిన్న పిల్లలకు టీకాలు సరియైన సమయంలో ఇవ్వాలని స్థానిక ఆరోగ్య కార్యకర్త బాధావత్ సుజాతను ఆదేశించారు. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులను సందర్శించి ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని, వేసవికాలంలో డీహైడ్రేషన్ కాకుండా అధిక మొత్తంలో ద్రవపదార్థాలు తీసుకోవాలని ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసం చెందాలని ఆదేశించారు. ఇటుక బట్టి కార్మికులకు,వారి పిల్లలకు ప్రత్యేక టీకా కార్యక్రమంలో భాగంగా అందరికీ ప్రతి ఒక్క టీకా అందేలా చూడాలని సూచించారు . ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గల వృద్ధులకు పాలియేటివి కేర్ బృందం చే చికిత్స అందించాలని ఆదేశించారు. వారానికి మించి తీవ్రమైన దగ్గు జ్వరం చే బాధపడుతున్న లేదా ఆ కుటుంబంలో గతంలో క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్న వారి కుటుంబ సభ్యులందరికీ తెమడ పరీక్ష మరియు ఎక్స్రే పరీక్ష చేయించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో నేలా దోమల వృద్ధి నివారించేలా డెంగ్యూ వ్యాధి సోకకుండా చూడాలని తెలిపారు. అత్యవసర పని ఉంటేనే ఎండలు తిరగాలని లేనట్లయితే నీడలో ఉండాలని ఎండలో తిరిగేటప్పుడు కచ్చితంగా రుమాలు లేదా టోపీ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి నాగరాజ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తత హెల్ప్ డెస్క్ ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 1**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వరసలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో( ఐడిఓసి) దత్తత సహాయ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పోర్టల్ ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అక్రమ దత్తత తీసుకున్న వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కలెక్టరేట్ ప్రాంగణంలో వచ్చే ప్రజలకు హెల్ప్ డెస్క్ ద్వారా దత్తత ప్రక్రియను కావాల్సిన పత్రాలను మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను అందజేయాలని సూచించారు అనంతరం హైదరాబాద్ వాస్తవ్యులైనటువంటి దంపతులకు అబ్బాయిని దత్తత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్ ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్యకుమార్ కార్యాలయం సిబ్బంది అనిత అనిల్ ముజాహిద్ స్రవంతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులందరికీ వాహనాలు అందజేయాలి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.





**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 1**
అర్హులైన వికలాంగులందరికీ ప్రభుత్వం ప్రత్యేక వాహనాలు అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహిళ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వికలాంగుల ప్రత్యేక వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న బ్యాటరీ వాహనాలకు మోక్షం కలిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ వాహనాలు అందేలా చొరవ చూసుకోవాలన్నారు. తాను సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు కలిసి లేఖను అందజేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక పథకాలను అందజేస్తుందన్నారు. ప్రత్యేక పరికరాలతో పాటు రెండు లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మ, ప్రాజెక్ట్ అధికారి సౌందర్య, కార్పొరేటర్లు స్రవంతి రెడ్డి, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, న్యాలం సునీత రాజు, మురళి జ్యోతి, శశాంక్, నాయకులు పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఎమ్మెల్యే ముందస్తు ఆస్తిపన్ను చెల్లింపు

**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 1**




ఆస్తిపన్ను పై ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీ రిబేట్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త సద్వినియోగం చేసుకున్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను గురువారం రాత్రి ముందస్తుగా చెల్లించారు. ఇంటి పన్నుతో పాటు వ్యాపార సంస్థలకు సంబంధించిన పన్ను మొత్తం రూ. 11.75 లక్షలు చెల్లించారు. మున్సిపల్ శాఖ కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొనసాగుతున్న డిగ్రీ పరీక్షలు

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 1**
తెలంగాణ వర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్/ బ్యాక్ లాగ్ పరీక్షలు రోజు ప్రశాంతంగా జరిగాయని అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట. చంద్ర శేఖర్ తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 29 పరీక్ష కేంద్రాలలో 11910మంది అభ్యర్థులకు గాను 11296 మంది అభ్యర్థులు హాజరు కాగా 614 మంది గైర్హాజర్ అయ్యారు. ఉదయం జరిగిన నాల్గవ సెమిస్టర్ రెగ్యులర్, ఐదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్ష కు 5016 మందికి గాను 4789 మంది హాజరు కాగా 227 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెమిస్టర్ రెగ్యులర్, మూడవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షకు 6894 మందికి గాను 6507 మంది హాజరయ్యారని 387 మంది గైర్ హాజరయ్యారని ఆయన తెలిపారు.

## కార్మిక దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఆరోగ్య పరీక్షలులి

**సిరికొండ( ప్రజా జ్యోతి) మే 1**



కార్మిక దినోత్సవం సందర్భంగా పెద్ద వాల్గొట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మిక సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ ఉపసర్పంచ్ రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లు,కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, వార్డు సభ్యులు గోపి, గ్రామ కార్యదర్శి కారోబర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జిపి కార్మికులకు సానిటైజేషన్ కిట్స్ అందజేతలి

**సిరికొండ( ప్రజా జ్యోతి)మే 1** సిరికొండ మండలంలో



కొండాపూర్ పెదవాల్గోట్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బందికి సానిటైజేషన్ కిట్స్ అందజేశారు ఈ సందర్భంగా కార్మికుల హక్కులు లేబర్ కోడ్స్ పై కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు నీరటి మానస శ్రీధర్, పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచులు రాములు, రాజేశ్వర్ గౌడ్, వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, కారోబర్ లు ఆకుల మధుసూదన్ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎండలో ఎంఎన్ఆర్ఈజీఏ కూలీల కష్టాలు పట్టించుకోని అధికారులు

**ప్రజా జ్యోతి బోధన్ మే.** 1.నిజాంబాద్ జిల్లా బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో మేడే సందర్భంగా పనికారా పథకంలో పని చేయించిన ఫీల్డ్ అసిస్టెంట్ అది చూసిన సిపిఐ కార్యకర్తలు ఈరోజు మే డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా సెలవు దినం మండుతున్న ఎండలో కూలీలతో పని చేయిస్తున్నావు అని అడగగా సమాధానం చెప్పలేక పోయాడు. ఫీల్డ్ అసిస్టెంట్ నీడ లేదు, నీరు లేదు, ప్రథమ చికిత్స లేదు మండుతున్న ఎండలో పనికార పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదవుతున్నప్పటికీ, పనిస్థలాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కూలీలు చెబుతున్న ప్రకారం, పనిస్థలాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో మండుతున్న ఎండలోనే పనిచేయాల్సి వస్తోంది. తాగునీటి సదుపాయం సరిపడా లేకపోవడం వల్ల దాహార్తితో అలమటిస్తున్నారు. కొంతమంది తమతో తెచ్చుకున్న నీటిపైనే ఆధారపడుతున్నారు. అలాగే, పనిలో భాగంగా రాళ్లు, మట్టి పనులు చేస్తుండగా కాళ్లకు, చేతులకు గాయాలు అవుతున్నా, ప్రథమ చికిత్స ఫస్ట్ ఎయిడ్ సదుపాయం లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. చిన్న గాయాలే పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనిస్థలాల్లో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ, వాటి అమలు లోపిస్తున్నదని కూలీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు



# సిఐటియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు జరిపిన అధ్యక్షులు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 1 ఇందల్వాయి మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం -- సిఐటియు నాయకుడు మండల అధ్యక్షులు ఎం గంగారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎర్రజెండాను మండల అధ్యక్షుడు మాదర్ గంగారాం ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన మండల సిఐటియు నాయకులు మే డే అనేది ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రక పోరాటాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ శ్రామిక వర్గం ఐక్యంగా ముందుకు సాగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సామాజిక న్యాయం కోసం ప్రజలు ముందుకు రావాలని, మే డే స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కోరారు. ఈ



కార్యక్రమంలో అశోక్ హంసన్పల్లి రాజేష్ మల్లయ్య గంగారం బుజ్జన్న నడిపి గంగారం గంగమణి నగేష్ బిక్షపతి వినోద్ మండే సాయిలు సాయిలు తదితరులు పాల్గొన్నారు

# సిరికొండ మండల టాపర్ నిలిచిన సిరికొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్

**ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీఈఓ**

**విద్యార్థులన్ సన్మానించిన కలిసిన సిరికొండ సర్పంచ**

**సిరికొండ( ప్రజా జ్యోతి)మే 1** జెడ్పీహెచ్ఎస్ సిరికొండ హై స్కూల్ రాజ ఫలితాలలో మండల టాపర్‌గా మరియు నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా టాపర్‌గా ఎం. సుదీప్తి 582 మార్కులు సాధించడం గర్వకారణం. అలాగే 550కు పైగా మార్కులు 9 మంది విద్యార్థులు సాధించగా, పాఠశాల 100% ఉత్తీర్ణతను నమోదు చేసింది. ఈ విజయోత్సవంలో భాగంగా ఛీదీ =బత్మఖశ్రీ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారిని, డీఈఓ గారిని కలిసి విద్యార్థులను సన్మానించడం మరియు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయి చరణ్ గారు, ఉపసర్పంచ్ శోభన్ గారు, హెచ్ఎం సతీష్ గారు, ఉపాధ్యాయులు మరియు వీడీసీ ఉపాధ్యక్షులు రామస్వామి గౌడ్ గారు పాల్గొన్నారు.



# ఘనంగా మే డే ఉత్సవాలు






**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)**
జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ,ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆదేశాల మేరకు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, షుగర్‌కేన్ చైర్మన్ ఇర్షాద్ ఉద్దీన్, జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ సహాయక కార్మిక కమిషనర్ డా. మున్నం శశికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), తాడ్వాయి విద్యార్థులు, జిల్లా కళాబృందం సభ్యులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపికైన కార్మిక దినోత్సవ అవార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఉత్తమ పరిశ్రమగా బేసిస్ లాబొరేటరీస్ ఎంపిక కాగా, ఉత్తమ ఉద్యోగులుగా సయీద్ కమ్రుద్దిన్ (కార్మిక శాఖ), శ్రీమతి కృప (ఉపాధి శాఖ), రమేష్ (ఏటిసి తాడ్వాయి)లకు పురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే ఏ టి సి తాడ్వాయి ప్రిన్సిపాల్‌ను ప్రత్యేకంగా సత్కరించారు.
అదేవిధంగా వివిధ కార్మిక సంఘాల నాయకులను కూడా ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగం పురోగతికి కార్మికుల కృషే పునాది అని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికులు తమ హక్కులతో పాటు విధులను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

## అపుడు మాట .ఇపుడు అమలు చేశాము.గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి,

**బిచ్కుంద మే 01( ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ లోని ఎస్సీ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ సుజాత





శివారెడ్డి పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......చాలా రోజుల నుంచి నీటి సమస్యను పట్టించుకునే వారు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.అందుకోసమే ప్రధానంగా నీళ్ల సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని,నూతన బోరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాటఇచ్చాను నిలబెట్టుకున్నాం.ఎన్నికల సమయంలో 1వ వార్డులో నూతన బోరు వేయిస్తామని మాట ఇచ్చాను ఇప్పుడు అమలు చేశామని 1వ వార్డు సభ్యులు హనుమంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.నిత్యావసరాల కోసం కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.అందుకోసమే వారి సమస్య పరిష్కారం చేసి నందుకు గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, నాయకులు,గ్రామస్తులు,తదితరులు, పాలొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మేడే సంబరాలు జరిపిన అధ్యక్షులు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 1**



ఇందల్వాయి మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం సిఐటియు నాయకుడు మండల అధ్యక్షులు ఎం గంగారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎర్రజెండాను మండల అధ్యక్షుడు మాదర్ గంగారాం ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన మండల సిఐటియు నాయకులు మే డే అనేది ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రక పోరాటాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ శ్రామిక వర్గం ఐక్యంగా ముందుకు సాగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, సామాజిక న్యాయం కోసం ప్రజలు ముందుకు రావాలని, మే డే స్ఫూర్తిని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ హంసన్పల్లి రాజేష్ మల్లయ్య గంగారం బుజ్జన్న నడిపి గంగారం గంగమణి నగేష్ బిక్షపతి వినోద్ మండే సాయిలు సాయిలు తదితరులు పాల్గొన్నారు

## సుందరయ్య స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**నిజామాబాద్ ప్రజాజ్యోతి మే 1**
భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య జయంతి సందర్భంగా మరియు మే డే స్ఫూర్తితో స్థానిక నాందేవ్ వాడలో చలివేంద్రం మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ సుందరయ్య గారి ఆదర్శ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యారంగానికి నిధులను కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుందరయ్య స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటాలను రూపొందించి ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు ప్రజలకు తెలియజేసేది ఏమనగా ఎండల తీవ్రతతో వడ దెబ్బలు తాకుతున్నాయి. కావున ఎండలలో తిరగకూడదు అని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన నీటిని త్రాగి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా సహాయ కార్యదర్శి కారం చక్రి, జిల్లా నాయకులు గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## షీటీం ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రతపై అవగహన

**నాగిరెడ్డిపేట్,మే1(ప్రజాజ్యోతి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో షీటీం ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల భద్రతపై అవగహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం పోలీసులు శ్రీశైలం,సుప్రజ లు మహిళల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, లింగ సమానత్వంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.మహిళల పట్ల, అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన,ఈవ్ టీజింగ్వ్ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని,ఎవరైనా వేధింపులు గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీం టోల్ ఫ్రీ నెంబర్ 8712686094 కు సమాచారం అందించాలని సూచించారు.మహిళలకు రక్షణగా షీటీశీ పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని వారు పేర్కొన్నారు.సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పద్దని,ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీనం 1930 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ వర్షిణీ పరమేశ్వర్,పంచాయతి కార్యదర్శి శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు పేదవాడి సొంతింటి కల





**మాచారెడ్డి మే 01.(ప్రజా జ్యోతి)**
శుక్రవారం మాచారెడ్డి మండల కేంద్రం గజ్యనాయక్ తాండ చౌరస్తా లో ఇందిరమ్మ ఇళ్లు గోనె శ్రీలత శ్రీనివాస్, నూతన గృహప్రవేశం ప్రవేశానికి గ్రామ సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ లకావత్ బిక్షపతి. పంచాయతీ కార్యదర్శి స్వామి. వార్డ్ మెంబర్లు మరియు సిబ్బంది గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అమరవీరుల త్యాగ స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం

**కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం**

**కామ్రేడ్ చంద్రశేఖర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు**



**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** సీఐటీయు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయు మేడే సందర్భంగా జరిగిన జెండావిష్కరణ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చింది. కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా వారికీ లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది.ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు , బేరసరలు చేసే హక్కు, కార్మికుల తొలగింపులు, ఉద్యోగం భద్రత ఇంకా అనేక కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుంది. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రెటరీ ముధం అరుణ్ జిల్లా నాయకులు రాజనర్సు, మంద శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సత్యం మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ దీవెన వాటర్ వర్క్స్ నాయకులు ఆయాజ్ ప్రభాకర్ నర్సింగరావు గంగాధర్ ఖలీల్ శ్రీధర్ అమాలి సంఘం నాయకులు రమేష్ నర్సింలు స్వామి లింగం రాజేష్ గంగారాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీశ్వర్ సాయిబాబా ఈశ్వర్ ఎల్ఐసి నాయకులు నర్సింగరావు నర్సింలు నయీమ్ మెడికల్ రిప్రజెంటిటీ నాయకులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి సంతోష్ మరియు ఇతర నాయకులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

# స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

**టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీడియాతో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు వచ్చిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వైకుంఠదామం నిర్మాణం కోసం కొత్తగా డి.పి.ఆర్ తయారు చేసి ఎస్టిమేట్ వేయించాల్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సుభాష్ రెడ్డి వైకుంఠ దామం నిర్మాణంకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కామారెడ్డి అభివృద్ధికి సేవ చేసేందుకు ముందుకు వచ్చే వారికి స్వాగతం పలుకుతామన్నారు. కామారెడ్డి సదర్ సంఘం పెద్దలతో ఈవిషయంలో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసుకొని వైకుంఠధామం అభివృద్ధి చర్యలు తీసుకోవాలన్నారు. గత మున్సిపల్ పాలకవర్గంలో హయాంలో టుఫిట్ కో ఫండ్ నుంచి కోటి రూపాయలు విడుదల కాగా, సంబందించిన అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. కామారెడ్డి పట్టణ పరిధిలో ఉన్న అన్ని కుల సంఘాలు, సదరు సంఘాలు, ప్రతినిధులతో మాట్లాడి వైకుంఠ దామం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవా కార్యక్రమం ద్వారా ముందుకు వస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని స్వయంగా కలిసి అభినందిస్తామన్నారు. దీనికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ నుండి (ఎన్ఓసీ) ఇప్పించడానికి అవసరమైతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి బొమ్మ మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి (ఎన్ఓసి)ఇప్పిస్తామని టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. కామారెడ్డి ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధిపై శ్రద్ధ కనపరచడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరు సుధాకర్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, చాట్ల వంశీ, సలీం, కాంగ్రెస్ నాయకులు రంగా రమేష్ గౌడ్, మెహర్ బాబా గౌడ్, నర్సుల మహేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# గర్గుల్ గ్రామంలో ప్రారంభమైన హాకీ సమ్మర్ క్యాంప్




**కామారెడ్డి రూరల్ మే 1 ప్రజా జ్యోతి** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు పదును జాతీయ స్థాయి క్రీడాకారుల తయారీకి కృషి కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామం క్రీడా రంగంలో మరో ముందడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కామారెడ్డి సమన్వయంతో నిర్వహిస్తున్న హాకీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ శు క్రవారం సాయంత్రం 5 గంటలకు జడ్పిహెచ్ఎస్ గర్గుల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ క్యాంప్ ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ సంయుక్తంగా క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, సరైన శిక్షణ మరియు మార్గదర్శకత్వం లభిస్తే ఆ ప్రతిభ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందుతుందని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, గర్గుల్ ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గర్గుల్ ప్రాంతం నుంచి అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ హాకీ క్రీడాకారులు అజయ్, విజయ్ యువ క్రీడాకారులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, కోచ్ కె. రిషి పర్యవేక్షణలో మే 1 నుండి జూన్ 7, 2026 వరకు ఈ ప్రత్యేక శిక్షణా శిబిరం కొనసాగనుంది. ఇందులో హాకీ ప్రాథమిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్, మ్యాచ్ ప్రాక్టీస్, వ్యూహాత్మక శిక్షణ ఇవ్వబడనుంది. గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు భవిష్యత్‌లో ప్రతిభావంతులైన హాకీ క్రీడాకారులను తీర్చిదిద్దడమే ఈ సమ్మర్ క్యాంప్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పట్టణ అభివృద్ధే మా లక్ష్యం

**ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.**

**మున్సిపల్ చైర్ పర్సన్.**



**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం లో సహచర కౌన్సిలర్ల్, నాయకుల తో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో శుక్రవారం హౌసింగ్ బోర్డు, ఇందిరానగర్ కాలనీ స్మశాన వాటికల సందర్శనకు అన్ని పార్టీల కౌన్సిలర్లతో కలిసి వెళ్ళాము. రెండు స్మశాన వాటికలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి ఎలాంటి వసతులు కల్పించాలి అనే అంశాన్ని పరిశీకించడానికి వెళ్ళాం. అయితే స్మశాన వాటిక అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చిన విషయంలో పూర్తి సమాచారం లేదు.ఒకవేళ ఏ స్వచ్ఛంద సంస్థ పట్టణం లోని అభివృద్ధి పనుల విషయంలో ముందుకు వస్తే మేము స్వాగతిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టుఫిడ్ కో నిధుల ద్వారా రెండు స్మశాన వాటికల అభివృద్ధికి రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి. వాటితో స్మశాన వాటికల అభివృద్ధి కోసం డిపిఆర్ తయారు చేయాలని నిర్ణయించడం జరిగింది. అంతే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయం లేదు,పార్టీలకు అతీతంగా కామారెడ్డి పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నం. అంతిమంగా పట్టణ అభివృద్దే మా లక్ష్యం స్మశాన వాటికలు,పట్టణ అభివృద్ధికి దాతలు ఎవరు ముందుకు వచ్చిన స్వాగతిస్థాం. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజద్, జావేద్, నాయకులు బాస్కర్ గౌడ్, కళ్లెం సత్యం, సిద్ధిఖ్,కాళ్ళ గణేష్,చిట్టిబాబు, మాజీద్,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్‌కు ఘన సన్మానం



**బాన్సువాడ ఆర్సి, మే 1 (ప్రజా జ్యోతి)** బోర్లం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పుట్టి విజయలక్ష్మి--లక్ష్మణ్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ నగర మేయర్‌కు సన్నిహితురాలు కూరగాయల ఉమారాణి రమేష్ హాజరై శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి దంపతులు ఉమారాణి రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గృహప్రవేశ వేడుక ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడగా, అతిథులు నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడే జెండా ఆవిష్కరణ



**రామారెడ్డి మే 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మేడే సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం, మెరుగైన వేతనాలు మరియు పని చేస్తున్న ప్రాంతాల్లో కనీస సౌకర్యాల కోసం జరిగిన పోరాట విజయానికి ఇది ప్రతీక. అందుకే కార్మికుల కోసం ప్రత్యేకంగా ప్రపంచ దేశాలలో మేడే 01 అన్ని రంగాల కార్మికులు యొక్క ప్రాముఖ్యతను గొప్పతనాన్ని వివరించడం జరుగుతుంది. కార్మికుల కోసం ఎంతో మంది త్యాగాలు చేసిన మహాత్ములు మహనీయుల త్యాగాలు మరువలేనివని కార్మికుల కోసం ప్రత్యేకంగా ప్రపంచ దేశాలు కూడా గుర్తింపు తెచ్చిన రోజు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బింగి ప్రసాద్, రామారెడ్డి సుత్తారి సంఘం అధ్యక్షుడు దేమేరవి, ఎడ్ల బాలరాజు, దండే బోయిన సిద్ధి రాములు, లచ్చపేట నర్సింలు, జకుల రాములు, కొబ్బరి దేవయ్య, బొంపల్లి నరేష్, మంగలి పల్లి నారాయణ, సిహెచ్ గంగాధర్, వేముల ఏడుకొండలు,పోగుల నరసింహులు, నాయకులు రుద్రబోయిన పెంటయ్య,ముఖ్యఅతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవం



**కామారెడ్డి టౌన్ మే వన్ (ప్రజా జ్యోతి)**

ఐసిఈయు కామారెడ్డి నాయకుల ఆధ్వర్యంలో ఎల్ఐఏఎఫ్ఐ నాయకులు, సిఐటియు నాయకుల సహకారంతో. ఎల్ఐసి ఆఫీసు కామారెడ్డి బ్రాంచ్ కార్యాలయంనందు మేడే వేడుకలు విజయవంతంగా నిర్వహించారు.ప్రజావ్యతిరేక లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీని వలన రాజ్యాంగం ద్వారా సాధించుకున్నా కార్మిక చట్టాలను కాలరాసి, దేశ నిర్మాణంలో కీలకమైన కార్మికుల కనీస అవసరాలను వారికి అందకుండా, అన్ని యాజమాన్యం దయ దక్షిణ్యాల మీద బ్రతుకు సాగించే రోజు మళ్ళీ ఈ దేశ ప్రజల పైన రుద్దాలని ప్రభుత్వం చూస్తుంది. తద్వారా బానిస బ్రతుకుల బాటను పునఃప్రతిష్టిస్తుందని అందుకే , కొత్త. లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ముక్త కంఠంతో అన్ని యూనియన్ల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో, ఐసిఈయు కామారెడ్డి నాయకులు నాగేశ్వర రావు, నర్సింలు, నయిముద్దీన్ మరియు, సిఐటియు నాయకులు చంద్రశేఖర్, అరుణ్ అలాగే ఎల్ఐఏఎఫ్ఐ నాయకులు నారాయణ రావు, శేఖర్,రాజ్ కుమార్ , ప్రవీణ్, సిఐటియు నాయకులు రాజ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** స్లాబ్ పూర్తయిన ఇళ్లలో వెంటనే గృహప్రవేశాలు నిర్వహించాలి లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలి: అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీడీవోలు, జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ . స్లాబ్ పూర్తయిన, నిర్మాణం పూర్తి దశకు చేరుకున్న ఇళ్లలో వెంటనే లబ్ధిదారులతో గృహప్రవేశాలు నిర్వహించాలని సూచించారు. శాంక్షన్ అయిన అన్ని గృహాలకు తక్షణమే మార్కౌట్ ఇవ్వాలని, మార్కౌట్ పూర్తయిన గృహాలకు బేస్‌మెంట్ పనులు వేగంగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక సరఫరాలో ఎటువంటి కొరత లేకుండా లబ్ధిదారులకు సులభంగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా చూడాలని, ఏ దశలోనూ పనులు ఆలస్యం కాకుండా ఎంపీడీవోలు, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక హాస్టల్‌ను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి విజయపాల్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో మే డే సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**కామారెడ్డి రూరల్ మే 1 ప్రజా జ్యోతి** కార్మికుల సేవలకు ప్రత్యేక గౌరవం కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో అహర్నిశలు కష్టపడుతున్న సఫాయి కార్మికుల సేవలను గుర్తించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వారిని ప్రత్యేకంగా సత్కరించడం జరిగింది. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిమాయిల లక్ష్మి మాట్లాడుతూ కార్మికుల శ్రమ వల్లే గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యకర వాతావరణంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో



గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలను ఎప్పటికీ మరవలేమని అన్నారు. మే డే అనేది కార్మికుల హక్కులు, గౌరవం, శ్రమకు గుర్తింపుగా జరుపుకునే మహత్తరమైన రోజు అని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా కష్టపడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. వార్డ్ సభ్యులు మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో సఫాయి సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో ముగిసింది.

# మేడే 140 వ సందర్భంగా బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ఎర్రజెండా ఎగరవేయడం జరిగింది

**బోధన్ లో సిపిఐ ప్రజాపంథ ఎం ఎల్**

**ప్రజా జ్యోతి బోధన్ మే 1..** నిజాంబాద్ జిల్లా బోధన పట్టణంలోసిపిఐ (ఎంఎల్) ప్రజాపంతా మాస్ లైన్ .బోధన్ డివిజన్ కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ అమెరికా దేశంలో చికోక నగరంలో 18 గంటల పని నీ 8 గంటలు పని గంటలు తగ్గించాలి కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి అనేకమంది అమరత్వాన్ని రక్తంలో ముంచిన ఎర్రజెండా ఈరోజు మే నెల ఒకటో తేదీన ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడిన రోజు ఈ పోరాటం ద్వారా అనేక రకాల హక్కులను సాధించుకున్న రోజు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పనిచేస్తూ అనేక వర్గాల్లో రైతు వర్గాల్లో రైతుల హక్కుల కోసం వ్యవసాయ కూలీ హక్కుల కోసం బీడీ కార్మికుల కూలీల పెంపు కొరకు ఆర్టీసీ



కార్మికుల హక్కుల కొరకు యువకులకు విద్యార్థులకు ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు చేసి సాధించుకున్న రోజు ఈ ఎర్రజెండా కింద వేలాదిమంది అమరత్వం పొంది ఈ ఎర్రజెండాని మరింత ఎరుపెక్కిన రోజు కార్మికులు కర్షకులు మేధావులు, విద్యార్థులు అందరూ ఏదైతే ఎర్రజెండా పోరాటం చేస్తున్నదో అ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపాలని రేపు రేపు జరగబోయే పోరాటాలకు మద్దతిస్తారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను వెంటనే రద్దు చేయాలని తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఈ పోరాటం ద్వారా మధ్యతరగతి అందరికీ అండగా ఉంటూ భవిష్యత్తు పోరాటాలలో అందరు కలిసి రావాలని కోరుతూ ఇందులో అం బం ఉప సర్పంచ్ కాకయ్య గోనే సంజు నాగరాజు పవన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు డివిజన్ నాయకులు .శ్రీపతి మల్లేష్ కాశరవి .కొండెంగల హనుమంతు.సుదర్శన్ కొంద్ర లక్ష్మణ్ .ఇందూర్. శంకర్ సాయిలు .తోట నారాయణ వెంకటి .లక్ష్మయ్య .వాటర్ మెయిల్ సాయిలు. తదితరులు పాల్గొన్నారు

# మే-డే వర్ధిల్లాలి

**నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలి**

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యదర్శి కిషన్ పిలుపు**

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** 140 వ మే-డే కార్మిక దినోత్సవం జరపాలని టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా ఈ రోజు 1/5/2026నాడు ఏర్గట్ల మండల కేంద్రంలో సుత్తి కొడవలి ఎర్రజెండా ను ఏర్గట్ల పంచాయితీ వర్కర్స్ యూనియన్, మండల నాయకులు డ్రైవర్ గంగన్న, ఎగుర వేసిన అనంతరం కార్మికుల ఉద్దేశించి టి యు సి ఐ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ఉపాధ్యక్షురాలు వి సత్తెమ్మ, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపందా ఏర్గట్ల మోర్తాడ్ సంయుక్త మండలాల కార్యదర్శి కిషన్ లు మాట్లాడుతూ 1886లో ఆరోజు వివిధ పరిశ్రమంలో పనిచేసే కార్మికులను 16 నుంచి 18 గంటల పని పనిచేయించుకుంటూ పనిచేసే స్థలం వద్ద యజమాన్యం ఇబ్బంది పెట్టేవారనీ ఇబ్బంది భరించలేక ఆరోజు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు కొనసాగుతుండగా ఆరోజున అమెరికాలోని చికాకు నగరంలోని మార్కెట్లో కార్మికుల పై ఆనాడు అమెరికా ప్రభుత్వం కాల్పులు చేయడం వల్ల ఆరుగురు చనిపోవడం జరిగిందనీ ఒక కార్మికుడు తన కారుతున్న రక్తంలో తన చొక్కాను విప్పి రక్తములో ముంచి ఎగరవేసిన ఎర్ర జెండానే ఈరోజు మనం ఎగరవేసుకుంటున్నామంటే వాళ్లు ఆరోజు కొట్లాడి సాధించి పెట్టిన 8 గంటల పని దినాన్ని,,
వివిధ పరిశ్రమంలో పనిచేసే కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకుంటే ఈనాడు మనని పరిపాలిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేయడమే కాకుండా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల ను, ఏప్రిల్ 1 నా అమలను వెనుక్కు తీసుకొని, కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,,నాన్ పిఎఫ్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ పి.ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో కార్మికుల డబ్బులు కోట్ల



రూపాయలు మూలుగు తున్నవని ఈ డబ్బులను కార్మికులకు పెన్షన్ డబ్బులు పెంచి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ 140వ, మే-డే సందర్భంగా తెలియజేస్తున్నాం అని తెలిపారు.సమస్యలు పరిష్కరించని ఎడల ప్రపంచ కార్మికులు ఏకమై మెడలు వంచి సాధించుకునే వరకు వదిలిపెట్టకూడదని ప్రపంచ కార్మికులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం, సాంబయ్య లక్ష్మి రాజేందర్ పోచయ్య, మల్లయ్య ,రాజమణి కారోబర్స్ ,ఆటో కార్మికులు గంగాధర్ రాములు వివిధ గ్రామాల నుండి కార్మికులు తదితరులు పాల్గొన్నారు,,

# కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కండి: జXఖ జిల్లా నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్

నవీపేట్ మండల కేంద్రంలోని మేడే సందర్భంగా ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను సిఐటియు నాయకులు జోగు రాములు ఆవిష్కరించారు అనంతరం సిఐటియు జిల్లా నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ 1886 చికాగో నగరంలో పని గంటల కొరకు జరిగిన పోరాట ఫలితమే నేటి ఎనిమిది గంటల పని కార్మిక హక్కులు సాధించడం చికాకు స్ఫూర్తితోటే కొనసాగుతుందని ఆయన అన్నారు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని అందరూ ఎర్రజెండానే ఎగరవేస్తారని అన్నారు అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధం ప్రభావం వల్ల గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరతలు ఏర్పడడంతో నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగా తప్పు పట్టారు పాత విధానాన్నే కొనసాగించాలని మేడే సందర్భంగా కార్మికులందరూ ప్రతిజ్ఞ పూనారు లేబర్ కోట్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టం పాత విధానంలోనే కొనసాగాలి విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత ఆరోగ్య భద్రత ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల



అధ్యక్షులు మేకల ఆంజనేయులు గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మద్దేపల్లి గంగాధర్, బద్దం పోశెట్టి, రాధా, భోజన్న ,శంకర్ మరియు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## తడ్ పాకల్ లో ఘనంగా మే డే వేడుకలు

**ప్రజా జ్యోతి,ఏర్గట్ల:** మండలంలోని తడపాకల్ గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్, ఉప సర్పంచ్ లోలపు రాజు, గ్రామ కార్యదర్శి రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, కారోబార్ హన్మండ్లు, వార్డు సభ్యులు ఘనంగా మే డే సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి మిఠాయిలు పంచారు సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్ మాట్లడుతూ కార్మిక,కర్షకుల చెమట చుక్కలతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయని స్వాతంత్ర్యం ముందు జరిగిన శ్రమ దోపిడీ తరువాత స్వతంత్ర భారత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఎన్నో కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని నాటి నుండి నేటి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వరకు కార్మిక, కర్షక లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయని తెలిపారు.



## ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్,మే1(ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో డంపింగ్ యార్డు షెడ్డుకు ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన చాకలి రాజు(35) దినసరి కూలీపని చేస్తూ జీవనం కొనసాగించేవాడని, ఈక్రమంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపానికి గురై గ్రామంలోని డంపింగ్ యార్డులోని రేకుల షెడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి చెల్లి లింగంపల్లి మంజుల ఫిర్యాదులో పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి చెల్లి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఘనంగా మే డే ఉత్సవాలు

**వ్యక్తి,లేకుండా ఈ సమాజం అభివృద్ధి చెందదు**

**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 1** బీబీపేట మండల కేంద్రంలో, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను, మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో,మరియు తాపీ మేస్త్రీ యూనియన్ సభ్యులు శుక్రవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. మండల అధ్యక్షులు ఎం రాజయ్య. కార్యదర్శి కే.చంద్రం లు కలిసి, (సి.ఐ.టి.యు )జెండాను ఆవిష్కరించి.కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం. రాష్ట్ర నాయకులు కొంగరి నాంపల్లి గారు.విచ్చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక దినోత్సవం అయినటువంటి మేడేను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్మికుడు లేనిది ఏ సంస్థ కూడా మనుగడ సాగించలేదని, కార్మికుని శ్రమకు వెలకట్టలేనిదని, అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా కార్మికులకు, పిలుపునిచ్చారు. కానీ భారతదేశంలో, రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన, కార్మికుల జీవితాల్లో మాత్రం వెలుగులు రావడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి మే డే ఉత్సవాల్లో. బివిపేట మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు మరియు తాపీ మేస్త్రీ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్



**రామారెడ్డి మే 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో వ్యాయామ ఉపాధ్యాయుడు దండే బోయిన బాల్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు సమ్మర్ క్యాంప్ ఫుట్బాల్ క్రీడలు నిర్వహించారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు తేవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యొక్క కార్యక్రమాన్ని క్రీడాకారులు వినియోగించుకొని తమ నైపుణ్యాన్ని ప్రతిభను ప్రగతిని వెలికి తీసేందుకు, విద్యతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఈ యొక్క సమ్మర్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క క్యాంపులో క్రీడాకారులు పాల్గొనడానికి తమ పేరును ఎంట్రీ చేసుకొని క్రీడలలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వ్యాయామ కోచింగ్ నిర్వాహకులు, గుర్జ కుంట స్వామి, సామల రాజేశ్వర్, ల్యాబ్ గణేష్, మాజీ సర్పంచ్ సంజీవ్, భూపతి శ్రీనివాస్, శ్రీధర్, రాజు నర్సాగౌడ్, చిట్టిబాబు, కుమ్మరి శంకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు సెంటర్ పరిశీలన

**తాసిల్దార్ ఉమలత**

**రామారెడ్డి మే 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని మోసంపూర్ గ్రామంలో వద్ద కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన మండల తాసిల్దార్ ఉమాలత, రైతులతో మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని వరి ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఎండలు భారీగా సమీపిస్తున్న సందర్భంగా రైతులు ఉదయం సాయంత్రం పనులు చేసుకోవాలని పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ దశరథ్, ఏఈఓ, గ్రామ సర్పంచ్ జార లక్ష్మీ రాజయ్య, ఉప సర్పంచ్ వంగ సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు, సెంటర్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.
కార్మికహక్కులనులరాస్తున్నబిజెపిప్రభుత

## ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**రుద్రూర్,మే 1(ప్రజా జ్యోతి):**రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన అక్కపల్లి గంగాధర్ (54) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రూర్ గ్రామానికి చెందిన అక్కపల్లి గంగాధర్ గురువారం రాత్రి గ్రామ శివారులోని చెరువు వద్దకు కాలకృత్యాలకు వెళ్లగా కాలుజారి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య అక్కపల్లి శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## అభివృద్ధి పనుల ప్రారంభం

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్లల గ్రామ పంచాయతీ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సి.సి. డ్రైనేజ్ (మురికి కాలువ) నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం నుండీ వచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ సమస్యలు, ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తద్వారా గ్రామాన్ని ప్రగతి పథంలో నిలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మీ ,వార్డు సభ్యులు ,గ్రామకమిటి అధ్యక్షులు నడిపి ముత్తెన్న సభ్యులు పాల్గొన్నారు



# రైతులను పక్కదోవ పట్టిస్తున్నారు: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి




**నిజాంబాద్ రూలర్( ప్రజా జ్యోతి )మే 1**

కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగానే ఉన్నారు
రైతుల పేరు మీద బీజేపీ రాజకీయలబ్ధి పొందుతుంది
కేంద్రం విధించే పరిమితుల వల్ల రైతులు నష్టపోతున్నారు
రికార్డు స్థాయిలో ఎక్కడలేని విధంగా వరి ధాన్యం కొంటున్నాం
ప్రణాళిక బద్దంగా కొనుగోలు జరుగుతోంది
కేంద్రం విధించే పరిమితుల వల్ల రైతులకు ఇబ్బందులు
సాంకేతిక సమస్యల వల్ల కొంత జాప్యం
అన్నదాతలు ఆందోళన చెందవద్దు ప్రతి గింజా కొంటాం..
నిజమైన రైతులు ఓపిగ్గానే ఉన్నారు
రాజకీయ లబ్ధికోసం కొన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంటే బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధికోసం రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని నిజామాబాద్ రూరల్ నియోజవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నా నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రికార్డుస్థాయిలో పంట కొనుగోలు చేపడుతున్నామన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా రైతుల వద్దకు వెళ్లి వడ్లు కొంటున్న దాఖలాలు లేవని విమర్శించారు. కావాలంటే పక్కనే ఉన్న మహారాష్ట్రలో చూసిన సరే ధాన్యం కొనుగోలు లేదన్నారు. యాప్ కారణంగా వరి కొనుగోలు లో కొంత జాప్యం జరిగిందని దానిని పరిష్కరించి రైతులకు అసౌకర్యం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో దాదాపు 800 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని చెప్పారు.అందులో ౹ాూజా,×ఖూ,×ఇజమీ సంస్థలకు అవకాశం ఇస్తూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 3 లక్షల 41 వేల సన్నరకం వడ్లు, 50 వేల దొడ్డు రకం వడ్లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.291 కోట్లు నగదును రైతులకు జమ చేయడం జరిగిందన్నారు. ఇలా ప్రతి శాఖల అధికారులను సమన్వయంతో చేస్తూ.. దాదాపు 239 రైస్ మిల్లులను చేసి పంట కొనుగోలు కొనసాగుతుందన్నారు. టు మొక్కజొన్న పంటను సైతం కేంద్రం కొనుగోలు చేయలేమని చేతులెత్తేస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రూ. 2400 మద్దతు ధరతో కొనుగోలు చేపడుతుందన్నారు. ఇలా రైతు మేలుకోరి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కోతల పేరిట రైతులను నిలువునా దోపిడీకి గురిచేశారని మండిపడ్డారు. కొనుగోలు పేరుతో రైతుల దోచుకున్నారని ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నాయకులు అనవసరపు రాద్ధాంతాలకు దిగుతున్నారని.. నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను పొట్టనబెట్టుకున్న బీజేపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో ఉన్న 8 మంది బీజేపీ ఎమ్మెల్యే లు ఇక్కడి ఓట్లతో గెలిచి బీజేపీ పాలిత రాష్ట్రాలకు పనిచేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నట్లుగా తెలంగాణకు సైతం నిధులు ఇప్పించేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. కాబట్టి రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని రాజకీయ లబ్దికోసం పనిచేసే బీజేపీ,బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎలాంటి ఆందోళన లేకుండా రైతులు ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఒక విషన్ తో ముందుకూ వెళ్తున్నారని.. ఈ క్రమంలో ఓర్వలేక కొన్ని రాజకీయ పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తుంటాయని వాటిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ మీడియా సమావేశంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపల్లి సాయి రెడ్డి, సిరికొండ,నిజామాబాద్ రూరల్ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు చందర్ నాయక్,మోహన్, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, హన్మండ్లు, రాంచందర్ గౌడ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూర్ ఎల్లారెడ్డిలో మానవత్వం మెరిసింది

ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడికి రూ.50 వేల ఆర్థిక సాయం

దాతృత్వానికి గ్రామస్థుల ప్రశంసలు

**సదాశివనగర్, మే 01 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో మానవత్వం మరోసారి వెలుగొందింది. గ్రామానికి చెందిన భారత్ మహిళా సంఘం సభ్యురాలు రాంచెట్టి వనిత కుమారుడు నితీష్. గత ఫిబ్రవరి 18, 2026న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, అప్పటి నుండి అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న కుమారుడిని రక్షించేందుకు అప్పులు చేసి, ఆస్తులు అమ్ముకొని చికిత్స కొనసాగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఇప్పటివరకు నితీష్ వైద్య చికిత్స కోసం కుటుంబం సుమారు రూ.40 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిసింది. ఇంకా పూర్తిస్థాయి చికిత్స, శస్త్రచికిత్సలు మరియు పునరావాసం కోసం మరో రూ.10 లక్షల వరకు అవసరమవుతుందని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబం దయనీయ పరిస్థితిని తెలుసుకున్న పలువురు గ్రామస్థులు, సంఘ నాయకులు స్పందిస్తున్నారు. ఈ క్రమంలో సేవాభావంతో ముందుకు వచ్చిన కామారెడ్డికి



చెందిన ఆంజనేయ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుడు కారం పూరి రాము, కుటుంబం పడుతున్న కష్టాలను తెలుసుకొని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ సంఘం వద్దకు వచ్చి రూ.50,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని రాంచెట్టి వనిత భర్త నారాయణ. కు గ్రామ సంఘం సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకునే మనసున్నవారే నిజమైన మహానుభావులని, కారం పూరి రాము. చేసిన సహాయం ఆ కుటుంబానికి పెద్ద తోడ్పాటని కొనియాడారు. గ్రామస్తులు ఆయన దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా నితీష్ చికిత్స కోసం పెద్ద మొత్తంలో నిధులు అవసరమవుతున్నందున, దాతలు, సేవాసంస్థలు ముందుకు వచ్చి సహాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఇలాంటి మానవత్వపు చర్యలు మరింత మందికి ప్రేరణగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు, మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో హోరాహోరీగా కుస్తీ పోటీలు, ఘనంగా సాగిన రథోత్సవం

**బీర్కూర్, ప్రజాజ్యోతి,** మే 01 ర్కూర్ మండలం కిష్టాపూర్‌లో పల్లె ప్రజల సందడి మధ్య ఉత్సాహంగా కుస్తీ పోటీలు నిర్వహించబడినాయి. గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోటీలలో పాల్గొన్న యువకులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరించారు. సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. పోటీల సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఇదే సందర్భంగా గ్రామంలో రథోత్సవాన్ని కూడా వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ భక్తి భావంతో ఉత్సవాన్ని జరుపుకున్నారు. దేవాలయం పరిసరాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇలాంటి క్రీడా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు, గ్రామీణ సంప్రదాయాలను కాపాడటానికి ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. కుస్తీ పోటీలు, రథోత్సవం రసవత్తరంగా సాగి ప్రజల



ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మణ్ణెవ్వ-గంగొండ, ఉప సర్పంచ్ అట్కరి కృష్ణ, జిపి సెక్రటరీ శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మర్కల్ లో మే డే సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం దుస్తుల పంపిణీ

గామ సేవకులకు ప్రత్యేక గౌరవం దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్

**సదాశివనగర్, మే 01 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేసి ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో అహర్నిశలు కష్టపడుతున్న సఫాయి కార్మికుల సేవలను గుర్తించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వారిని ప్రత్యేకంగా డ్యూటీ దుస్తులు అందజేసి సత్కరించడం జరిగింది. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి. మాట్లాడుతూ కార్మికుల శ్రమ వల్లే గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యకర వాతావరణంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలను ఎప్పటికీ మరవలేమని అన్నారు. మే డే అనేది కార్మికుల హక్కులు, గౌరవం, శ్రమకు గుర్తింపుగా జరుపుకునే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్. మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం ఎండ, వానలను లెక్కచేయకుండా కష్టపడుతున్న కార్మికులు గ్రామానికి పట్టుకొమ్మలాంటివారు అని వారిని కొనియాడారు. మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## నూతన డీజీపీని సన్మానించిన మాజీ సర్పంచ్

**నాగిరెడ్డిపేట్,మే1(ప్రజాజ్యోతి);** రాష్ట్ర నూతన డీజేపీ గా బాధ్యతలు చేపట్టిన సీవి ఆనంద్ ను నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ శుక్రవారం డీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి శుభాకాంక్షలు పుష్పగుచ్ఛంతో సన్మానించారు.సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కిషన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ముప్కాల్ లో ఘనంగా మే డే

**ప్రజా జ్యోతి, ముప్కాల్ :** ముప్కాల్ శివసాయి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రంలో మేడే ను ఘనంగా నిర్వహించారు.మిటాయిలు పంచుకుని, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మహేష్, హన్మండ్లు, మున్నా, రాము, రాజన్న, రాజేందర్, ఇక్బాల్, చంటి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. లి రెంజర్ల లో కార్మికులకు మిఠాయిలు పంపిణీ : రేంజర్ల గ్రామపంచాయతీలో పనిచేసే కార్మిక సోదర సోదరీమణులకు సర్పంచ్ లావణ్య భూమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆకుల రాజారెడ్డి ఆధ్వర్యంలో మిఠాయి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



## జై భవాని దాబా హోటల్ దగ్ధం..

**ప్రజా జ్యోతి బోధన్ మే 1..**

బోధన్ పట్టణ శివారులోని రుద్రూర్ రహదారిలోని రమాకాంత్ ఫంక్షన్ హాల్ పక్కన కాలిపోవడం జరిగింది మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు ద హోటల్ లో చిన్నపాటి గుడిసెలు వేయడం ద్వారా మంటలు చే ల రేగిపోవడంతో వెంటనే ఓటర్ యజమానికి ఫోన్ చేసి అనంతరం అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడం జరిగింది దాబా హోటల్ యజమాని గౌతమ్ అక్కడకు చేరుకొని మంటలు వేయడం చేయగా ఫలితం లేకుండా పోయింది కిచెన్ తలుపులు తెరిచి అందులో ఉన్న గ్యాస్ సిలిండర్లు బయటపడే యడం జరిగింది. పక్కన ఫంక్షన్ హాల్ లో ఉన్న వలన వివిధ శుభకార్యాలు జరుగుతాయి కాబట్టి ఓటర్లు ముస్లిం వే యడం జరిగింది హోటల్ యజమాని గౌతం ఈ మధ్యనే ఈ హోటల్ కి మరమ్మత్తులు చేయించి బాగు చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ హోటల్ కాలిపోవడం జరిగిందని పలువురు వ్యక్తులు చెప్తున్నారు అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిగా మంటలను ఆర్పీయడం జరిగింది



## దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి మూడు నెలల జైలు శిక్ష..

**రుద్రూర్, మే 1 (ప్రజా జ్యోతి)** : రుద్రూర్ గ్రామానికి చెందిన దాల్ మల్క శివకుమార్ (27) పాన్ షాపులో ఇది వరకు చేసిన దొంగతనం కేసులో మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు బోధన్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీ సాయి శివ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

## ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో ఉన్న సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు అందరూ బాన్స్వాడకు హాజరు కావాలి.

**కోటగిరి, మే 1, ప్రజా జ్యోతి**. బాన్స్వాడ నియోజకవర్గంలోని ప్రజా పాలనలో భాగంగా సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు అందరూ బాన్సువాడ లో నిర్వహిస్తున్న సమావేశానికి హాజరుకావాలని బాన్స్వాడ స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి శనివారం ఉదయం 8:30 గంటలకు బాన్స్వాడలో ప్రగతి ప్రణాళిక భాగంలో నియోజవర్గం నియోజవర్గంలో ఎస్ బి ఎం ఫంక్షన్ హాల్ లో గౌరవ ఎమ్మెల్యే సార్ ఆధ్వర్యంలో మీటింగ్ జరుగుతుంది ఇందులో వాట్స్ సభ్యులు సభ్యురాలు రైతులు ప్రజాపతి నిధులు ఐకేపీ సంఘాలు అంగన్వాళ్లు ఎస్ హెచ్ గ్రూపులు ఇట్టి ప్రోగ్రాం విజయవంతం చేయాలని కోరుతున్నాం ఎస్ బి ఎం ఫంక్షన్ హాల్ బాన్సువాడ సమావేశం ఉదయం తొందరగా నిర్వహిస్తున్నారు కలెక్టర్ ఆదేశాల మేరకు సకాలంలో అందరూ హాజరు కావాలని గ్రామ పంచాయతీ సెక్రెటరీ కోరారు.

## నేడు రాజంపేట లో హిందూ సమ్మేళనం



**రాజంపేట మే 01 (ప్రజా జ్యోతి) :** రాజంపేట మండల కేంద్రంలో శనివారం మే 2న నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమాని మండలంలోని హిందూ బంధువులందరూ విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి కార్యవర్గం పిలుపునిచ్చారు. ఉప మండల గ్రామాలైన రాజంపేట, శివాయిపల్లి, పొందూర్తి, తలమడ్ల, ఆరెపల్లి, బస్వానపల్లి గ్రామాల హిందూ బంధువులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆర్ఎస్ఎస్ శత దినోత్సవ వేడుకల్లో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మండల హిందూ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## మోడేగాం లో కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

కరాటే శిక్షణ శిబిరం దాత బాపురెడ్డి.

రగతులను ప్రారంభించిన సర్పంచ్

**సదాశివనగర్, మే 01 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మొడేగం గ్రామంలో వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాలలో సర్పంచ్ గౌడెల్లి గంగాధర్. ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ శిక్షణ శిబిరం మహిళలకు చిన్నారులకు ఎంతగానో ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని ఈ శిక్షణ శిబిరాన్ని గ్రామంలో ఉన్న చిన్నారులు మహిళలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ చిన్నారుల కోసం మహిళల కోసం కరటి శిక్షకుని శిక్షణను శిక్షణ ఇచ్చే విధంగా శిక్షణ శిబిరానికి సహాయ దాతగా ముందుకొచ్చి శిబిరాన్ని నిర్వహింపజేస్తున్న బాపురెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. శిక్షణ శిబిరం దాత బాపురెడ్డి. మాట్లాడుతూ మన గ్రామ మహిళల కోసం చిన్నారుల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆలోచనతో గ్రామంలో నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మునుముందు కూడా ఇలాంటి శిక్షణ శిబిరాలను సేవా కార్యక్రమాలను నిర్వహించే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలకిషన్. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

అన్నదాతల అవగాహనా సదస్సు కు హాజరైన రైతులు

తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చు తగ్గించండి ప్రొఫెసర్ సూచన

**సదాశివనగర్, మే 01(ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం లోని ఉత్నూర్ గ్రామ రైతు వేదిక లో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమం అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం. ఈ కార్యక్రమని కి వ్యవసాయ కళాశాల సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విని. పద్ధతులపై రైతులకు అవగాహనా కలిపించారు. తక్కువ యూరియా వాడండి- సాగు ఖర్చును తగ్గించండి- నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి ప్రకృతిని



రక్షించండి. పంట మార్పిడి పాటించండి- సుస్థిర ఆదాయాన్ని పొందండి. మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలను పండించండి అధిక ఆదాయాన్ని ఆర్జించండి. సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి. సేంద్రీయ పద్ధతులను పాటించండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించండి. మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి మాట్లాడుతూ వ్యవసాయ ప్రభుత్వ సబ్సిడీలు మరియు పథకములు వాటి ద్వారా లభించు లాభాలా గురుంచి రైతులకు తెలియజేశారు, ఏ ఈ ఓ ప్రణీత. మాట్లాడుతూ యూరియా రసాయనలు తక్కువ వాడాలని నానో యూరియాను వాడడం ఉపయోగల గురుంచి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఇ.ఓ లు ప్రణీత , కవిత, శ్రీనివాస్, గాయత్రి, శ్రీలక్ష్మి, కళ్యాణి ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్. గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజయ్య. వార్డు మెంబర్లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి



రాష్ట్ర వ్యవసాయ,సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**కామారెడ్డి ప్రతినిధి మే 01. (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు.
శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల వైవిధ్యీకరణ, ప్రభుత్వ పథకాల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వారోత్సవాల్లో భాగంగా నేల నమూనాల సేకరణ, ఉద్యాన పంటల ప్రోత్సాహం, పంట రుణాల అవగాహన, వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, కుసుమ్ పథకం ప్రచారం, పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ కార్యక్రమాలు, కాలువల శుభ్రత మరియు నీటి వనరుల సమర్థ వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రాబోయే సీజన్‌లో సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా ఉండగా, 90 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, రైతులకు ఇప్పటివరకు రూ.581.72 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. ధాన్యం సేకరణలో ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పనుల పురోగతిని సమీక్షించాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించాలని, లేకపోతే తిరస్కరణ కారణాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. దరఖాస్తులను పోర్టల్‌లో నమోదు చేసి రసీదు అందజేయాలని తెలిపారు.
ఈ నెల 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు, సీసీ కెమెరాలు, భద్రతా చర్యలు, వైద్య సిబ్బంది, విద్యుత్ సరఫరా, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జనగణన-2027లో భాగంగా మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి విడత ఇండ్ల గణన చేపట్టనున్నట్లు జనగణన అధికారి భారతి హోళ్ళికేరి తెలిపారు. ఈ నెల 10 వరకు స్వీయ గణన కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పారం తండాలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

యువతను ప్రోత్సహించే లక్ష్యంతో ఘన వేడుక

**గాంధారి, మే 1 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని తిప్పారం తండాలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి గాంధారి ఎస్సై మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ వేడుకలో పరిసర గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతలోని ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. టోర్నమెంట్ నిర్వహణకు, క్రీడాకారుల



ప్రోత్సాహార్థం పలువురు ప్రజా ప్రతినిధులు ఆర్థిక సహాయం అందజేశారు. తిప్పారం తండా సర్పంచ్ గంగారం నాయక్, మాజీ సర్పంచ్ బిషన్ నాయక్, సోమల నాయక్ తండా సర్పంచ్ హరిత సంతోష్ నాయక్ తలో ?1100 చొప్పున విరాళం అందించారు. సోమరం సర్పంచ్ సుమిత్ర సంతోష్ మంగల్ చంద్ ?1000, అలాగే రాజారామ్, గాజిరామ్, రాము, కిషన్ లాల్ తలో ?1000 చొప్పున సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పారం సర్పంచ్ ప్రమోద మాధవరావు, ఉప సర్పంచ్ శ్రావణ్, బూర్గుల్ సర్పంచ్ సౌమ్య మోహన్, తిప్పారం తండా ఉప సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. తండా పెద్దలు, యువకులు, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టోర్నమెంట్ సందర్భంగా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అతిథులు సూచించారు.

## నిజామాబాద్‌కు డీటీ, ఆర్ఐ బదిలీ

గాంధారిలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**గాంధారి, మే 1 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ప్రదీప్‌లు నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం వారిని విధులనుంచి రిలీవ్ చేసినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ వెల్లడించారు. మండలంలో సమర్థవంతంగా సేవలందించిన ఈ ఇద్దరు అధికారులకు రెవెన్యూ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్ వారిని శాలువాలతో కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విధి నిర్వహణలో డీటీ, ఆర్ఐలు చూపిన అంకితభావం, చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. కొత్త బాధ్యతలలో కూడా ఇదే నిబద్ధతతో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి తానాజీ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత



**గాంధారి, మే 1 (ప్రజాజ్యోతి)** శివ భక్త మార్కండేయ మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గాంధారి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంఘ సభ్యులు మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, కొమ్ముల రమేష్, బండి రాజు, సామల ప్రభు, అంబాల సంతోష్, టిఫి శివ, శ్రీకాంత్, సామల రాజు, క్యాతం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఐకేపీ పీపీ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మార్వో రేణుక చౌహాన్

**గాంధారి, మే 01 (ప్రజాజ్యోతి)**



గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఉన్న ఐకేపీ పీపీ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మార్వో రేణుక చౌహాన్, ఏపిఎం ప్రసన్న కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులు సమగ్రంగా అవగాహన పొందారు. రైతులతో నేరుగా మాట్లాడిన ఎమ్మార్వో రేణుక చౌహాన్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే ధాన్యం రవాణా (ట్రాన్స్పోర్ట్) ఏర్పాట్లపై కూడా చర్చించి, సరుకు త్వరితగతిన గోదాములకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసి, ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేయాలని ఎమ్మార్వో రేణుక చౌహాన్ సూచించారు.

## పెట్ సంగం ఉన్నత పాఠశాలలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం



**గాంధారి, మే 01 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పెట్ సంగం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం శుక్రవారం ఘనంగా ప్రారంభించారు . ఇది వరుసగా 17వ సారి నిర్వహించబడుతున్న శిక్షణ శిబిరమని వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈ శిబిరం సీనియర్ వాలీబాల్ క్రీడాకారిణి, ఎన్ఎస్ఎన్ఐఎస్ కోచ్ సోనియా ఆధ్వర్యంలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు క్రీడలపై ఆసక్తి కలిగిన ఇతరులు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చని తెలిపారు. శిక్షణ పొందేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు ?100 చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు సూచించారు. 2009 సంవత్సరం నుంచి నిరంతరంగా ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుండటం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమానికి బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌తో పాటు నెదర్లాండ్స్‌కు చెందిన “లెట్స్ కీప్ ది బాల్ ప్లేయింగ్ ఫౌండేషన్” మద్దతు అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో కోచ్‌లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మే డే సందర్భంగా సిఐటియు జెండా ఘనంగా ఆవిష్కరణ

కార్మిక ఐక్యతే బలం అంటూ నినాదాలు



**గాంధారి, మే 01 (ప్రజాజ్యోతి)** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గాంధారి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించి కార్మికుల హక్కులు, శ్రమజీవుల గౌరవం కోసం పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధంగా పనిచేస్తున్న సప్లై కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మే డే ప్రాముఖ్యతను వివరించారు. “కార్మిక ఐక్యతే బలం” అంటూ నినాదాలు చేస్తూ శ్రమజీవుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరాబ్ కిషన్ రావు, కమ్మర్ సాయిలు, మధు, నర్సింలు, భూపతి సాయిలు, భూమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొని కార్మిక దినోత్సవానికి గౌరవ నివాళులు అర్పించారు. మే డే చరిత్రను స్మరించుకుంటూ కార్మిక ఉద్యమాల ప్రాముఖ్యతను నాయకులు వివరించారు. ప్రతి కార్మికుడు, ప్రతి కూలీ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం మొత్తం కార్మిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా సాగింది.

## అగ్ని బాధిత రైతుకు అండగా నిలవాలి

10 పశువులు మృతి.. నష్టపరిహారం కోసం వినతి

**గాంధారి, మే 1 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చేద్మల్ తాండలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10 పశువులు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదురుకుంటున్నారు . బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరుతూ సర్పంచ్ దేవిసింగ్ శుక్రవారం తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో రైతు జీవనాధారం కోల్పోయాడని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ రేణుక చౌహాన్ స్పందిస్తూ, ఘటనపై వివరాలు సేకరించి నివేదిక సమర్పించి త్వరితగతిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికులు కూడా స్పందిస్తూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి న్యాయం చేయాలని కోరుతున్నారు.



# ముంబైలో 'లెన్స్ అండ్ లెగసీ' ఎగ్జిబిషన్.. ధర్మేంద్ర జ్ఞాపకాలతో హేమ మాలిని భావోద్వేగం



భారతీయ చలనచిత్ర రంగానికి చెందిన అరుదైన దృశ్యాలను ప్రదర్శించే 'లెన్స్ అండ్ లెగసీ: బాలీవుడ్ ఇన్ ఫోకస్' ఎగ్జిబిషన్ ముంబైలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడర్న్ ఆర్ట్లో ఘనంగా ప్రారంభమైంది. కేంద్ర సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను బాలీవుడ్ సీనియర్ నటి హేమ మాలిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివంగత నటుడు ధర్మేంద్ర, గాన కోకిల ఆశా భోంస్లేలకు నివాళిగా ఏర్పాటు చేసిన ప్రత్యేక 'ట్రిబ్యూట్ వాల్స్' అందరినీ ఆకట్టుకున్నాయి. వారి సినీ ప్రయాణానికి సంబంధించిన అరుదైన ఫోటోలు, జ్ఞాపకాలు సందర్శకులను భావోద్వేగానికి గురి చేశాయి. వేదికపై మాట్లాడిన హేమ మాలిని తన భర్త ధర్మేంద్రను స్మరించుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఆయనతో గడిపిన ప్రతి క్షణం నాకు ఎంతో విలువైనది. ఆయన ఇక లేరనే నిజాన్ని ఇప్పటికీ అంగీకరించలేకపోతున్నానుఅంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన జీవితాన్ని ఆయన లేకుండా ఎలా గడపాలో అర్థం కావడం లేదని కూడా తెలిపారు. ధర్మేంద్ర గురించి మాట్లాడుతూ, ఆయన కేవలం గొప్ప నటుడే కాకుండా, కెమెరా వెనుక కూడా ఎంతో కష్టపడి పనిచేసేవారని హేమ మాలిని కొనియాడారు. సినిమా అనేది హృదయాలను కలిపే వారధి అని ఆయన తరచూ చెప్పేవారని గుర్తుచేశారు. బాలీవుడ్‌లో 'హీ-మ్యాన్'గా గుర్తింపు పొందిన ధర్మేంద్ర, యాక్షన్, కామెడీ, భావోద్వేగ పాత్రల్లో సమానంగా రాణించిన నటుడిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఆయన నటన శైలి అద్వితీయమని హేమ మాలిని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో గాన కోకిల ఆశా భోంస్లేను కూడా స్మరించారు. తన సినీ కెరీర్‌లో లతా మంగేష్కర్, ఆశా భోంస్లే గాత్రాలు తన పాత్రలకు ప్రాణం పోశాయని హేమ తెలిపారు. "అద్భుతమైన గాయనిని మనం కోల్పోయాం. ఆమె గాత్రం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ప్రముఖ ఫోటో జర్నలిస్టులు ప్రదీప్ చంద్ర, శాంతను దాస్ తీసిన అరుదైన ఛాయాచిత్రాలు ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమానికి వెటరన్ నటుడు రంజిత్, పూనమ్ సిన్హా, మధు, ప్రముఖ ఫోటోగ్రాఫర్ అవినాష్ గోవారికర్ తదితరులు హాజరై పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.



# 'అరేయ్ ఆపండ్రా' రిలీజ్ డేట్ ఫిక్స్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని పుట్టినరోజును పురస్కరించుకుని, మే 15న "అరేయ్ ఆపండ్రా" చిత్రం గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. క్రియేటివ్ థింక్స్ గ్యాంగ్ బ్యానర్‌పై బేబీ హారిణి సమర్పణలో, తల్లాడ సాయి కృష్ణ దర్శకత్వంలో అశోక్ నిమ్మల ఈ కామెడీ సస్పెన్స్ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించి సినిమా విశేషాలను పంచుకుంది. నిర్మాత అశోక్ నిమ్మల మాట్లాడుతూ, "ఈ వేసవిలో ప్రేక్షకులకు కడుపుబ్బ నవ్వించే ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించబోతున్నాం. అనుకున్న బడ్జెట్‌లో మా దర్శకుడు సినిమాను చాలా రిచ్‌గా తెరకెక్కించారు. సుదర్శన్, భద్రం, తల్లాడ సాయికృష్ణల నటన సినిమాకు ప్రధాన ఆకర్షణ" అని తెలిపారు. సహ నిర్మాత వెంకట్ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ.. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికాలో కూడా భారీగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మరో సహ నిర్మాత అంజాద్ మాట్లాడుతూ షూటింగ్ ఖమ్మం, హైదరాబాద్ పరిసరాల్లో జరిగిందని, అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని ధీమా వ్యక్తం చేశారు.

న్యాచురల్ కామెడీతో పాటు మంచి సందేశం

దర్శక-నటుడు తల్లాడ సాయి కృష్ణ మాట్లాడుతూ.. "నేటి సామాజిక పరిస్థితులను సహజమైన కామెడీతో జోడించి, ఒక మంచి సందేశంతో ఈ సినిమాను రూపొందించాం. మా లాంటి యంగ్ ఫిల్మ్ మేకర్స్‌కి రామ్ అన్న పెద్ద ఇన్స్పిరేషన్. ఆయన పుట్టినరోజున సినిమాను విడుదల చేయడం సంతోషంగా ఉంది. అలాగే 'ఒంగోలు గిత్త'లో రామ్ అన్నతో నటించిన కిషోర్ దాస్ గారు మా సినిమాలో ఉండటం మాకు పెద్ద ప్లస్" అని అన్నారు.

# బాహుబలి-2 రికార్డ్ బ్రేక్.. ఇంకా ఎన్ని కోట్లు కావాలంటే?



రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన స్పై థ్రిల్లర్ మూవీ దురంధర్-2. మార్చి 19న థియేటర్లలో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇండియన్ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన మూవీస్ జాబితాలో మూడోస్థానంలో నిలిచింది. ఈ మూవీ రిలీజై 43 రోజులైనా వసూళ్లు సాధిస్తూనే ఉంది. ఇప్పటికే పుష్ప-2 రికార్డ్ బద్దలు కొట్టిన దురంధర్-2 మరో క్రేజీ రికార్డ్‌పై కన్నేసింది. ఇప్పటి వరకు దురంధర్-2 ప్రపంచవ్యాప్తంగా రూ. 1,783.66 కోట్ల వసూళ్లు సాధించింది. దేశవ్యాప్తంగా రూ. 1358.51 కోట్ల గ్రాస్ సాధించిన ఈ చిత్రం.. ఓవర్‌సీస్‌లో రూ. 425.15 కోట్లకు పైగా వసూలు చేసింది. ప్రస్తుతం థియేటర్లలో రన్ అవుతోన్న ఈ మూవీ బాహుబలి-2 రికార్డ్‌కు ?అత్యంత చేరువలో ఉంది. రాజమౌళి బాహుబలి-2 కంటే కేవలం రూ. 5 కోట్లు మాత్రమే వెనకబడి ఉంది. రాబోయే రోజుల్లో ఇదే వసూళ్లు కొనసాగితే బాహుబలి-2ను సైతం అధిగమించేలా కనిపిస్తోంది. ఈ సినిమా ఆరో వారంలో రూ.12.40 కోట్ల వసూళ్లు రాబట్టింది. గతేడాది రిలీజైన దురంధర్‌కు సీక్వెల్‌గా ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఆదిత్య ధర్ రచన, దర్శకత్వం వహించగా.. రణవీర్ సింగ్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రంలో రాకేష్ బేడి, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్, గౌరవ్ గెరా, డానిష్ పాండోర్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో కనిపించారు.

# 'పెద్ది'లో శృతి హాసన్ స్పెషల్ సాంగ్

## ఒక్క పాటకే అన్ని కోట్ల రెమ్యునరేషన్ తీసుకుందా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పెద్దిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంతో రూపొందుతున్న ఈ స్పోర్ట్స్ డ్రామా గురించి మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలో ఒక స్పెషల్ మాస్ సాంగ్ కోసం గ్లామర్ స్టార్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే ఈ పాట కోసం ఆమె తీసుకుంటున్న పారితోషికం మరింత సంచలనంగా మారింది. సాధారణంగా హీరోయిన్‌గా చేస్తే ఆమె దాదాపు రూ.3 కోట్ల లోపు రెమ్యునరేషన్ తీసుకుంటారని తెలిసినా, 'పెద్ది'లో కేవలం ఒకే ఒక్క పాట కోసం రూ.3.5 కోట్ల వరకు తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీ టాక్. హీరోయిన్‌గా ఒక సినిమాకు నెల రోజుల వరకు కాల్షీట్లు ఇవ్వాల్సి ఉండగా, స్పెషల్ సాంగ్ కోసం కేవలం 4-5 రోజుల్లో షూటింగ్ పూర్తవుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ రెమ్యునరేషన్ అందుకోవడం వల్ల ఇది శృతి హాసన్‌కు 'బంపర్ ఆఫర్'గా భావిస్తున్నారు సినీ విశ్లేషకులు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, గతంలో రామ్ చరణ్ -- శృతి హాసన్ కలిసి నటించిన ఎవడు బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అదే సెంటిమెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ పాట కోసం చరణ్ స్వయంగా శృతిని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్‌కు శృతి హాసన్ గ్లామర్ తోడైతే ఈ పాట థియేటర్లలో హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ స్పెషల్ సాంగ్‌కు సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారని సమాచారం. ఉత్తరాంధ్ర యాసలో సాగే పక్కా మాస్ నంబర్‌గా ఈ పాట రూపొందుతోందని తెలుస్తోంది. హైదరాబాద్ సమీపంలోని జన్వాడలో వేసిన భారీ సెట్‌లో ప్రస్తుతం ఈ పాట చిత్రీకరణ జరుగుతోందని టాక్. గతంలో తమన్నా భాటియా, పూజా హెగ్డే వంటి స్టార్ హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్ కోసం భారీ పారితోషికాలు తీసుకున్నారు. ఇప్పుడు శృతి హాసన్ వారిని మించి టాలీవుడ్‌లో అత్యంత ఖరీదైన స్పెషల్ సాంగ్ చేసిన నటిగా నిలిచే అవకాశం కనిపిస్తోంది. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ సినిమా జూన్‌లో విడుదలకు సిద్ధమవుతోందని సమాచారం. ఒకే పాటతో ఇంతటి చర్చ జరగడం 'పెద్ది' సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా భావిస్తున్నారు సినీ వర్గాలు





# రామ్ చరణ్ పెద్ది.. కొత్త రిలీజ్ డేట్ ఇదే

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పెద్ది మూవీ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ మూవీని జూన్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఇవాళ విడుదల తేదీని రివీల్ చేశారు మేకర్స్. ఈ చిత్రాన్ని జూన్ 4న రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా వెల్లడించారు. దీంతో కాస్తా ముందుగానే పెద్దిని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాకు ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలోని ఐటమ్ సాంగ్‌లో కోలీవుడ్ భామ శృతిహాసన్ కనిపించనుంది. ఇప్పటికే ఈ సాంగ్ షూట్ కూడా పూర్తయింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన పెద్దిని ఎట్టకేలకు జూన్ 4న బిగ్ స్క్రీన్‌పైకి తీసుకొస్తున్నారు. దీంతో ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తోన్న మెగా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967